బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల/ పాలకుర్తి, మార్చి 29: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ దేవరుప్పుల మండలం దుబ్బతండా గ్రామ శాఖ అధ్యక్షుడు లకావత్ కిషన్ తల్లి దోర్జన్‌బాయి అనారోగ్యంతో మృతిచెందగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కిషన్‌తోపాటు కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల నాయకులు బస్వ మల్లేశ్, తాటిపల్లి మహేశ్, మడికొండ ఎల్లయ్య, చిలుకాని రాజు, శ్రీను, బెజగం ఎల్లయ్య, మంగ్యానాయక్, కిషన్‌నాయక్, గాంధీ, సంతోష్, యాదగిరి, మురళి, రాంచంద్రు, గణేశ్, శ్రీరాములు ఉన్నారు. కాగా, పాలకుర్తి మండలంలో దర్దేపల్లిలో మాజీ ఎంపీపీ దివంగత సిద్ధం చిన్న రాజయ్య సతీమణి కౌసల్యదేవి మృతి చెందగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వల్మిడిలో నీరటి రామస్వామి అనారోగ్యంతో మృతిచెందగా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాలకుర్తిలో చెన్నూరి సోమలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్దతండా కేలో ధారావత్ దేవేందర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తిరుమలగిరిలో గాదరి ఈదయ్య మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తాజా మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఇమ్మడి ప్రకాశ్, గర్వందుల మల్లేశ్, జోగు గోపీ, బానోత్ మహేందర్, లకావత్ వెంకట్, బక్క నాగరాజు, కౌడగాని సుధాకర్, పాలకుర్తి రాఘవరావు, ధారావత్ బాలునాయక్, కూటికంటి రాజు, బీరెల్లి రవివర్మ, దారవత్ యాకూబ్, పంగ సైదులు, రావుల భీమన్న ఉన్నారు.



దేవరుప్పుల: దుబ్బతండాలో ఎర్రబెల్లితో మాట్లాడుతున్న తండావాసులు

మోసపోయాం సారూ..

ఎర్రబెల్లితో దుబ్బతండా వాసులు

దేవరుప్పుల, మార్చి 29: కాంగ్రెస్సోళ్లు మోసం చేసిన్రు సారూ.. వాళ్ల మాటలు నమ్మి ఓటేసినం సారూ.. అంటూ దేవరుప్పుల మండలం దుబ్బతండా వాసులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో చెప్పారు. శనివారం తండాలో ఓ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన ఆయనతో స్థానికులు మాట్లాడారు. 'మీకు ఓటు వేయక పోరపాటు చేసినం సారూ.. ఇప్పుడు ఓట్లు వచ్చినా మీకే ఏస్తం' అన్నారు. వారితో ఆయన మాట్లాడుతూ పనిచేసినా ఎందుకు ఓడగొట్టారనే బాధ కొన్ని రోజులు ఉండేదని, ఇప్పుడు పాలకుర్తి ప్రజలతో ఉన్న అనుబంధంతో నియోజకవర్గంలో తిరుగుతున్నట్లు తెలిపారు. అయినా కేసీఆర్ పాలనలో పాలకుర్తిలో తాను చేసిన పనులు ఇప్పుడు ప్రజలకు తెలుస్తున్నాయని, కాంగ్రెస్ చేసిన మోసం ప్రజలకు అర్థమవుతోందని చెప్పారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

జఫర్‌గఢ్, మార్చి 29: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమావాస్య సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ హాజరై ప్రారంభించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నర్సింహులు, కోశాధికారి భిక్షపతి, మండల అధ్యక్షుడు అంచూరి యుగేంధర్, ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమేశ్వర్, కోశాధికారి ఇమ్మడి అశోక్, బాధ్యులు గందె సోమన్న, బోనగిరి శ్రవన్‌కుమార్, రేవూరి శ్రీనివాస్, బెలిదె హరిశంకర్, సీతా రాములు, రామయ్య, నాగరాజు, సంతోష్, సుధీర్, దొడ్డ రాజు, మురళి, రమేశ్ పాల్గొన్నారు.

ఎండిన పంట.. పశువులకు మేత

- సాగునీరు లేక ఎండిపోయిన వరి పంట
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు

జనగామ రూరల్, మార్చి 29: సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోయాయి. అంతటా ఇదే పరిస్థితి ఉండటంతో రైతులు తల్లడిల్లుతున్నారు. ఈ క్రమంలో పశువులకు మేత లేకపోవడంతో ఎండిన వరి పంటను మేపుతున్నారు. సాగు సమయంలో పచ్చగా ఉన్న వరి పొలాలు ఇప్పుడు పూర్తిగా ఎండిపోయి కనిపిస్తున్నాయి. చెరువులు, కుంటలు, బోర్లు కూడా అడుగంటాయి. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.

సిద్దెంకిలో నీరులేక ఎండిపోయిన వరిపంట మేస్తున్న ఆవులు

ఎప్పుడూ ఎండిపోలే.. ఇప్పుడే చూస్తున్నా

వేసిన పంటలు ఎండిపోవడం నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. నీరు తక్కువుంటే పంట వేయకుండా ఉన్నా తప్ప పంట వేసిన తర్వాత ఎండిపోవడం ఇప్పుడే చూస్తున్నా. నాకు 5.20 ఎకరాలు ఉంది. అందులో 3ఎకరాలు వరి నాటు వేసిన. ఎకరన్నర పశువులకు మేతకోసం గడ్డి వేసిన. ఒక ఎకరం పడావు పెట్టిన. ఇందులో 3 ఎకరాలు వరి ఎండిపోయింది. ఎకరన్నర పశువుల గడ్డి ఎండిపోయింది. ఎండిన వరి పంటను కోసి పశువులకు మేత వేస్తున్నా. వరిగడ్డి లేకపోవడంతో 10 ఆవుల్లో 7 అమ్ముకున్నా. మరో రైతు బోరు నుంచి నీళ్లు తీసుకువచ్చేందుకు సుమారు రూ.లక్ష వరకు ఖర్చు పెట్టి పైపులు కొనుగోలు చేసినా నీళ్లు అడుగంటి ఉపయోగం లేకపోయింది. పెట్టుబడి అప్పు మిగిలింది తప్ప గింజ చేతికి రాలే.

– జన్నే రాములు, రైతు, సిద్దెంకి, జనగామ మండలం

ఎల్ఆర్ఎస్ రాయితీని సద్వినియోగం చేసుకోండి

- ఆస్తిపన్ను వసూళ్లలో వేగం పెంచాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, మార్చి 29 (నమస్తే తెలంగాణ): ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, వాటి పురోగతి, ఆస్తి పన్ను వసూళ్ల అంశాలపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ రుసుం కట్టారు? పన్ను వసూళ్లు ఎంత మేరకు జరిగాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాయితీ వినియోగించుకునేలా దరఖాస్తుదారులకు ఫోన్‌చేసి మరోసారి అవగాహన కల్పించాలన్నారు. పన్ను వసూళ్లలో పురోగతి ఉండాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, టీపీవో ప్రశాంతి పాల్గొన్నారు.

అప్పు చెల్లించలేదని భూమి స్వాధీనం

గిరిజన రైతు భూమిలో ఫ్లెక్సీ కట్టిన డీసీసీబీ సిబ్బంది

దేవరుప్పుల, మార్చి 29 : రుణం చెల్లించలేదనే కారణంతో ఓ గిరిజన రైతు భూమిని డీసీసీ బ్యాంకు స్వాధీనం చేసుకున్న వైనం మండలంలోని ధర్మాపురం శివారు సీత్యాతండాలో శనివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. తన నాలుగు ఎకరాలను జిల్లా సహకారం కేంద్ర బ్యాంకు (డీసీసీబీ)లో 2021లో తనఖా పెట్టి రూ.9,81,400 అప్పు తీసుకున్నాడు. వాయిదాల ప్రకారం డబ్బు చెల్లించకపోవడంతో శనివారం డీసీసీబీ అధికారులు బిచ్యా భూమిని స్వాధీనం చేసుకుని జెండా నాటారు. డీసీసీ జనగామ బ్రాంచి మేనేజర్ సంతోషిమాతా మాట్లాడుతూ భూక్యా బిచ్యా తమ బ్యాంకులో రుణం తీసుకుని వాయిదాల ప్రకారం డబ్బు చెల్లించలేదన్నారు. దీనిపై పలుమార్లు నోటీసులు పంపినా స్పందించకపోవడంతో అతడి భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్, ఉద్యోగులు శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్, స్థానిక కోఆపరేటివ్ సొసైటీ సీఈవో కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రైతు భూమిలో ఫ్లెక్సీ కడుతున్న డీసీసీబీ అధికారులు

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

రఘునాథపల్లి, మార్చి 29: సామర్థ్యాన్ని మించి నిర్మించే అంతస్తులు కూలితే.. అందులో కార్మికులకు జరిగే నష్టానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వెల్ది గ్రామంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలంలో ఆరు అంతస్తుల భవనం కూలిన ఘటనలో కొందరు మరణించగా, మరి కొందరు తీవ్రగాయాల పాలయ్యారని తెలిపారు. 30ఏళ్ల క్రితం నిర్మించిన భవనంపై ఐదు అంతస్తులు వేయడం వల్లే భవనం కూలిందని తెలిపారు. మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు రూ.20లక్షలు పరిహారం ఇవ్వాలని, అంగవైకల్యం పొందిన వారికి రూ.10లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు రాసమల్ల ఎల్లస్వామి, సంకె సత్తయ్య, చెంచు బుచ్చిరెడ్డి, కొయ్యడ యాదగిరి, నర్సయ్య, అనిల్, మల్లయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

శివకుమార్‌కు ఉగాది పురస్కారం

శివకుమార్

జనగామ, మార్చి 29 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణానికి చెందిన బెరిగినిమంతం శివకుమార్ ఉత్తమ జ్యోతిష్య వాస్తు నిపుణులుగా తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి చేతులమీదుగా ఉగాది పురస్కారం అందించనుంది.

పల్లెల్లో అధికారుల గోస

ఎల్లమ్మగడ్డ తండాలో బోరు వేయిస్తున్న 'భగీరథ' అధికారులు

పాలకుర్తి, మార్చి 29: పల్లెల్లో తాగునీటి కొరత నెలకొంది. తాగునీటి కోసం ప్రజలు గోసపడుతున్నారు. మిషన్ భగీరథ అధికారులు దగ్గరుండి బోర్లు వేయిస్తున్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పదేళ్ల పాలనలో మిషన్ భగీరథ నీటితో పల్లెల్లో నీటి కొరత దాఖలాలు లేవు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు.

'కాంగ్రెస్ నాయకుల పిరికిచర్య'

కొడకండ్ల, మార్చి 29: ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతున్న ప్రజల పక్షాన నిలిచిన వృత్తిరీత్య జర్నలిస్టు కొండ సతీష్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి మహబూబాబాద్ జైల్‌లో పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్ తెలిపారు. ఇది అధికార పార్టీ నాయకుల పిరికి చర్య అని, జర్నలిస్టులను టార్గెట్ చేసుకొని కక్షపూరితంగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతినిధులు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎలాంటి కేసులు లేకుండా బేషరతుగా అతడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జఫర్‌గఢ్, మార్చి 29 : మండలంలోని తిమ్మంపేటలో ఈనెల 25న గుర్తుతెలియని వాహనం ఢీకొని పాసుల నాగరాజు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడు. ఎస్సై రామ్‌చరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. స్టేషన్ ఘన్‌పూర్ మండలం మీదికొండకు చెందిన అతడు ఈనెల 25న బైక్‌పై తన గ్రామం వైపు వెళ్తుండగా మండలంలోని తిమ్మంపేట శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్ర గాయాలైన అతడిని కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హిమ్మత్‌నగర్ వాసికి గ్లోబెల్ ఐకాన్ అవార్డు

అవార్డు అందుకుంటున్న మహేశ్

జఫర్‌గఢ్, మార్చి 29 : మండలంలోని హిమ్మత్‌నగర్‌కు చెందిన బైరపాక మహేశ్ గ్లోబెల్ ఐకాన్ అవార్డు ను శనివారం అందుకున్నాడు. హైద్రాబాద్ లోని మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నిర్వహకులు మహేశ్ కు గ్లోబెన్ ఐకాన్ అవార్డును అందించామన్నారు. బిర్లా సైన్స్ మ్యూజియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మెన్ శిరిషారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు మహేశ్ తెలిపారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నర్మెట: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట/ జనగామ రూరల్, మార్చి 29: లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. నర్మెట మండలంలో నలుగురు లబ్ధిదారులకు రూ.84,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. హన్మంతాపూర్‌కు చెందిన మాచర్ల ఆంజనేయులుకు రూ.33వేలు, బొమ్మకూర్‌కు చెందిన మాలోత్ బుజ్జమ్మకు రూ.28వేలు, ఇసుకబాయితండాకు చెందిన బానోత్ స్వరూపకు రూ. 13,500, అమ్మాపురానికి చెందిన బుచ్చాల గాలయ్యకు రూ.10వేల విలువైన చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, ఎండీ గౌస్, మంకెన ఆగిరెడ్డి, పండుగ మల్లేశం, ఇట్టబోయిన రమేశ్, పగడాల నర్సయ్య, గడపురం శశిరత్ ఉన్నారు. జనగామ మండలం వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గోదావరి జలాలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు, మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, పార్టీ మండల అధ్యక్షుడు భైరగోని యాదగిరి గౌడ్, రైతుబంధు మండల మాజీ కోఆర్డినేటర్ బురెడ్డి ప్రమోద్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు కొమ్ము రాజు, మాజీ సర్పంచులు బొల్లం శారద, లచ్చిరాంనాయక్, ఒంటేరు శ్రీనివాస్‌రెడ్డి, కాల్‌రాం నాయక్, డానియల్ పాల్గొన్నారు.

స్కావెంజర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలి

అదనపు కలెక్టర్‌కు టీపీటీఎఫ్ వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ జిల్లా కమిటీ ప్రతినిధులు

జనగామ, మార్చి 29 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ప్రతినిధులు శనివారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో నవంబర్, డిసెంబర్ 2024, జనవరి 2025 మూడు నెలలకు మాత్ర మే వేతనాలు చెల్లించారని, ఫిబ్రవరి నుంచి వేతనాలు చెల్లించాల్సి ఉందని వివరించారు. మార్చితో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా పాఠశాలలకు నిధులు విడుదల కాలేదని, పాఠశాలల్లో స్కావెంజర్ల సేవలు లేనిదే నిర్వహణ కష్టంగా ఉంటుందన్నారు. అన్ని పాఠశాలకు అటెండర్ పోస్టులు లేవని, అటెండర్ లేని చోట అన్ని పనులు చేసుకోవాలంటే ప్రధానోపాధ్యాయులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒక పాఠశాలలో ఆవరణ, తరగతి గదులు శుభ్రం చేయడం, తాగునీరు ఏర్పాటు చేయడం, మరుగుదొడ్ల నిర్వహణ, చెట్ల పెంపకం వంటి పనులు తప్పనిసరి చేయడం సహా ఇతర పనులు కూడా చేయాల్సి ఉంటుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మార్చి 31లోగా వేతనాలు చెల్లించేలా నిధులు విడుదల చేయాలని కోరారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి ఎండీ అంకుశావళి, జిల్లా బాధ్యులు వజ్రయ్య, రాజారెడ్డి, లక్ష్మణ్‌జీ, రాజేంద్రకుమార్, పూర్వ అధ్యక్షుడు బీ లక్ష్మయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు

బచ్చన్నపేట: బండనాగారంలో ఉగాది పచ్చడి తీసుకుంటున్న విద్యార్థులు

దేవరుప్పుల: సింగరాజుపల్లిలో ఉగాది వేడుకల్లో విద్యార్థులు

దేవరుప్పుల/ బచ్చన్నపేట, మార్చి 29: పలు పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం అంబటి అంజయ్య విద్యార్థులకు ఉగాది ప్రాముఖ్యత, షడ్రుచులు, షడ్గుణాలు, తెలుగు నెలలు, తెలుగు సంవత్సరాల ప్రాముఖ్యతలను వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి, భోజనంలో భక్షాలు, పులిహోర, పిండి వంటలు వండి వడ్డించారు. టీచర్లు మాధవి, చైతన్య, సునీత, సోమలక్ష్మి ఉన్నారు. బచ్చన్నపేట మండలం బండనాగారం పాఠశాలలో విద్యార్థులు ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలలో ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు అందించారు. షడ్రుచులతో పచ్చడి తయారు చేయడంపై టీచర్లు ఆనందం వ్యక్తం చేశారు.

జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి

సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

జనగామ, మార్చి 29 (నమస్తే తెలంగాణ) : బాబూ జగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఉత్సవాల కోసం వివిధ దళిత సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మేడ శ్రీనివాస్, అధ్యక్షుడిగా పార్నంది వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా దూసరి ధనలక్ష్మి, కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, బానోత్ ధర్మభిక్షం, ప్రధాన కార్యదర్శులుగా గద్దల సాయికుమార్, కన్నారపు శివశంకర్, గద్దల కిశోర్, కార్యదర్శిగా బోట్ల శేఖర్, గజ్వెల్లి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నర్సయ్య, కోశాధికారులు సుద్దాల కుమారస్వామి, బత్తిని యాదయ్య ఎన్నికయ్యారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వివరించారు.

పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం

వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంఈవో

దేవరుప్పుల, మార్చి 29: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ సంస్థ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ఈ వాటర్ ప్లాంట్‌ను శనివారం మండల విద్యాధికారి కళావతి, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దే విద్యాసంస్థలకు తోడ్పాటు అందిస్తే, విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందుతాయన్నారు. ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యధిక విద్యార్థులు ఉన్న అన్ని పాఠశాలల్లో ఈ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు తమ సంస్థ యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగి స్వప్న, కాంప్లెక్స్ హెచ్ఎం విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వేంకటేశ్, శారద, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ మల్లమ్మ, మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కోఆర్డినేటర్ తోడేటి ఆంజనేయులు ఉన్నారు.

పంటల మార్పిడిపై అవగాహన కలిగి ఉండాలి

చిల్పూరు, మార్చి 29 : పంటల మార్పిడిపై రైతులు అవగాహన కలిగి ఉండాలని స్టేషన్ ఘన్‌పూర్ ఏడీఏ వసంత సుగుణ సూచించారు. మండలంలోని చిన్నపెండ్యాలలో శనివారం రైతు తాళ్లపెల్లి జగన్నాథం–అన్న సూర్య వరి పంట, అరటితోట సాగు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో వరి పంట వేసినప్పుడు అనేక రకాల వ్యాధులు వస్తాయని తెలిపారు. పంటల మార్పిడితో మక్కజొన్న, పండ్లతోటలు, అరటి, జామ వంటి పండ్లతోటలతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చిల్పూరు ఏఈవో వినయ్‌కుమార్, రైతు తాళ్లపెల్లి జగన్నాథం–అన్న సూర్య పాల్గొన్నారు.

అంగడి తైబజార్ వేలం

నర్మెట, మార్చి 29: మండల కేంద్రంలోని అంగడి తైబజార్ వేలం పాట శనివారం నిర్వహించగా పులి రాజు రూ.లక్షా 35వేలకు పాడి దక్కించుకున్నట్లు డీఎల్‌పీవో పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. రహదారి వేలం పాట ప్రభుత్వం నిర్ణయించిన ధర రాకపోవడంతో ఏప్రిల్ 2వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులు పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, పారిశుధ్య పనులు, నీటి ఎద్దడిపై దృష్టిసారించాలని పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఎంపీడీవో అరవింద్‌ను ఆదేశించారు.

వైద్య సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రభుత్వ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, మార్చి 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌ను కలియదిరిగారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు. హాజరు పట్టిక పరిశీలించి, విధులకు హాజరుకాని వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారికి ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. వైద్యాధికారి ఉషా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, చిలువేరు కృష్ణమూర్తి, పోగు శ్రీనివాస్, ఎండీ మదార్, గాదేపాక భాస్కర్, గడ్డం యాకసోమయ్య ఉన్నారు.

చికెన్ బాగాలేదని గొడవ

రఘునాథపల్లి, మార్చి 29: మండల కేంద్రంలోని ఓ దాబాకు వెళ్లిన వారికి కుళ్లిన చికెన్ ఇచ్చారంటూ కస్టమర్లు దాబా యజమానితో వాగ్వాదానికి దిగారు. మండలంలోని ఖిలాషాపురానికి చెందిన అనిల్, సుధాకర్ మండల కేంద్రంలోని హనుమకొండకు వెళ్లే దారిలో అక్షయ హోటల్ పక్కనున్న దాబాకు వెళ్లారు. బిర్యానీ ఆర్డర్ చేయగా చికెన్ ముక్కలు కుళ్లిపోయాయని యజమానిని పిలిచి నిలదీశారు. చికెన్ కుళ్లిపోలేదని కలర్‌తో అలా కనిపిస్తోందని సమాధానం ఇచ్చాడు. కుళ్లిన చికెన్ ముక్కలు అంటూ ఫొటోలు వాట్సాప్ గ్రూప్‌లో వైరల్‌గా మారాయి.

కోర్టుకు నూతన భవనాన్ని మంజూరు చేయాలి



ఎమ్మెల్యే కడియంతో బార్ అసోసియేషన్ బాధ్యులు

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 29: డివిజన్ కేంద్రంలో గత నెలలో ఏర్పాటైన కోర్టుకు నూతన భవనం మంజూరు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేశ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ బార్ అసోసియేషన్‌ను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోగా, అధ్యక్షుడు కనకం రమేశ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కోర్టును తాత్కాలికంగా ఎస్సీ హాస్టల్ భవనంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడ్వకేట్స్ మునిగాల రవీందర్, ఎస్కే షణ్ముకుమారి, పసునూటి శ్రీలత, టీఆర్ సాల్మన్ రాజ్, అమరోజు శ్రీనివాస్, గుర్రపు బాబు, శ్రీశైలం, మారపాక ప్రలక్ష్మణ్, వడ్లూరి వనిత, సిద్ధం శ్వేత, పసునూటి రమేశ్, అబ్బాస్ అలీ, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దేవరుప్పులలో చలివేంద్రం ప్రారంభం

దేవరుప్పుల, మార్చి 29: దేవరుప్పుల గ్రామపంచాయతీ శనివారం బస్టాండ్ వద్ద చలివేంద్రం ప్రారంభించింది. ఈ చలివేంద్రాన్ని త